ఆంధ్రభూమి వివిధ వార్తా సంచిక

ఆదివారం 4-9-1966

మిగిలినవి నల్లని నీడలు

ఉదయం

మెల్లగా తూర్పు దిక్కు పసిడి చాయలను పులుముకొని నిద్రగాంచుకుంటున్నది మరియొక రోజు. తెల్లారందులకు కాబోలు మంచుబిందువులను తమ అశ్రువులనుండి రాలుస్తున్న చెట్టుపై ఆనందంతో పక్షులు కలకలా రావాలు చేస్తున్నారు.

అదొక పూరికొంప. బాల శాస్త్రుని ప్రథమ భాగాలలో నిదుర పోతున్నది. అచ్చి ఒళ్ళు విరుచుకుంటూ లేచి గుడిసె తలుపుతీసి చూచి ప్రొద్దు పొడిచింది. చెమటిరిగి గుడిసెలోకి చూచింది. తన "మామా" ఇంకా గొంగళి చెట్టుకొమ్మమీద నుండి "కుహూ" అని విసబడింది. ఎండకు కాలోలు ప్రకృతి నిశ్శబ్దతి తీసుకుంటున్నది. చెట్ట ఆకుల అలజడి తప్ప మరేమీ లేదు. అంతా ప్రశాంతం.....

పాయంత్రం

ఎర్రని శాంతితో సూర్యుడు తన దినకర్మ ముగించి విశ్రాంతి తీసుకోవాలికాబోలు కొండచాటుకు పోయాడు. అప్పుడే చిరుచీకటు నలుదెసలు అలుముకుంటున్నాయి. పక్షులు గోలగా తమ గూళ్ళకు చేరుకుంటున్నాయి. కొన్ని మాత్రం అక్కడక్కడ ఇళ్ళ కప్పులమీద చెటమీద కూర్చొని ఆ రోజు జాము జరిగిన ఘనకార్యాలను తమతోడివారలతో ముచ్చటిస్తున్నాయి. ఇంకొక్క రోజు గడచిపోయింది. రాముడు బడికి కతో ఇల్లుచేరి తలగుడ్డతో మటుకొని తెచ్చిన కొన్నికాకులను గంట్లకు అల్చి ముందు పడవేశాడు. వియ్యంలేవు. కాని ఆమాత్రం కామకే ఆనందించింది అల్చి. ఇద్దరిహృదయాలలో ఆనందం వెల్లివిరిసింది అల్ప సంతోషులు, గుడిసెలోని అమదపుదీపం చిద్విలాసంగా రెపరెపలాడింది.

వెన్నెల రేయి

అరుబైట మంచం చలో పడుకున్నాడు రాముడు. ప్రక్కనే కూర్చొని వెన్నెలలోకి చూస్తున్నది అల్చి. వర్షాలు లేవు పంటలు సరిగా పండలేదు. కాట కిపు ఛాయలు అక్కడక్కడ కనబడుతున్నవి. కాటకంలో తనేమి చేయాలి? ఇ ఆలోచిస్తున్నాడు రాముడు రోడు రోజుకు తన శక్తి చిక్కిపోతున్నాడు అవును. కడుపునిండా తిండిలేదు ఊరో అప్పుపుట్టదు. మరి ఏమిచేసేటట్లు? అని ఆలోచిస్తున్నది అల్చి. ప్రకృతి అంతా చల్లగావున్నది. కాని ఆ దంపతుల హృదయాలలో మాత్రం వేడిగాలులు విసురుతున్నాయి.

గ్రామంవద్దు ఆడిగింది. ఆ వెన్నెలలో ఎన్నో వ్యథిత హృదయాలు నిద్రాదేవి ఒడిలో తలదాచి తమ విచారాలను మరచి నిద్రపోయినవి. "అల్చీ" అని పిలిచాడు రాముడు. "ఏమిటి?" అన్నట్లు అతనివంక తిరిగింది అల్చి ఇద్దరూ చిరునవ్వునవ్వేరు. అచిరునవ్వు వెనుక ఎంతో విచారం ఇమిడియున్నది కాని ఆ హృదయాలోని ప్రేమ దానిని కప్పివుచ్చి మరిపించింది. అల్చి జీవితములో అని వెలుగుదినాలు ఏమీ మాటాడక ప్రక్కకు ఒత్తిగిలి పడుకున్నాడు రాముడు. చల్లగా వెన్నెల అతని మీద పడి అతని దేహాన్ని, ముందుగతి ఎలాగ అని ఆలోచించి విసిగివేసారిన అతని హృదయాన్ని తొలగొట్టింది.

రోజులు మెల్లగా ఒకదాని తరువాత మరొకటి గడచిపోతున్నవి. జామదేవత తన ప్రళయ నృత్యాన్ని అంతటా సాగిస్తున్నది. ఇప్పుడు రాముడు వెనుకటి రాముడుకాడు. ఆ హృదయంలో మృదుత్వం లేదు. ఆ కండలో అనురాగం లేదు. ఆకలితో కళ్యామె వ్యక్తిత్వాన్ని పోగొట్టుకున్న జీవియతడు.

ప్రొద్దున్న జాము ప్రొద్దు ఎక్కి చాలేవడు, లేచి లేవక వేకుండలలో అడుగు బొడుగున మిగిలివున్న చల్లకూడు తిని బయటికిపోతాడు. ఎక్కడికో అతనికే తెలియదు. ప్రొద్దు గుంకేవరకూ యెక్కడోపిచ్చిబాడిలాగతిరిగి కాళ్ళీడ్చుకుంటూ రేగిన జుట్టుతో ఎర్రనికండతో వచ్చికూలపడుకుంటాడు. అన్నం పెట్టమని అల్చిని పేరిస్తాడు. ఇప్పుడు అల్చి అన్నం తిన్నదిలేనిది అతనికిఅవసరంలేదు. తినిబామానిబా తను విచారించవలసిన పని లేదు. హృదయంకోల్పోయి రాముడు జీవితయాత్రలోని రోజులను వెళ్ళమారుస్తున్నాడు.

ఉమ: కాంతులు అప్పుడే నలుదెసలు పొరుచున్నవి. పక్షుల కిలకిలలతో ఆ పల్లె మేల్కొన్నది. రాముడులేచి అల్చి పెట్టమని అడిగాడు. అల్చి నిదారంగా తలవంచుకుంది "ఏం కదలవేం....." గద్దించాడు రాముడు అల్చి నీటూ ర్చింది. రాముడు ప్రక్కకుపోయి ఖాళీ గిన్నెలను చూచాడు "ఏమయింది అన్నమంతా.....తిన్నావు..... అవునా" అరచాడు రాముడు లేనిపోని నింద ఇవాబురాకపోయేసరికి కోపంతో "పోరు పడిపోయిందా?" అని ఒక తాపుతన్ని బయటికి చకచకపోయాడు. తలయెత్తి అతను పోయిన దెసకే చూచింది అల్చి.....ఏమి ప్రపంచ అకతోపోయినా తమ కోసం ప్రొద్దాలర్చుంటే కార్యాలమీద భర్తలు అదికారాన్ని వెలాయించగలరుగా!..... అనుకున్నది అల్చి రెండు కన్నీటి బొట్టు చిక్కి పాలిపోయిన ఆమె కపోలముల అపూరిటం గోడల మీద భగ్నంగా గెంతుతున్నాయి. అల్చి లేవకపోవడం చూచి కుండలను చూచాడు రాముడు. అవి అన్నీ ఖాళీ అని బోర్లవేసివున్నవి. రాముడికి అగ్రాంమంటు నెత్తికెక్కింది యుక్తాయుక్తజ్ఞానాన్ని కోల్పోయాడు "వండలేదేం?" అరచాడు. "లేదు..." మెల్లగా అంది అల్చి. "లేదూ? ఏం వచ్చింది... రో...గం?" గర్జించాడు ఇవాబులేదు. అల్చి నిరసించిన తల చేతులో ఒరిగిపోయింది ప్రొద్దున్న ఏమీ లేదు..... యిప్పుడూ లేదు... ఏమి తినమన్నావు?" అడిగాడు దీనికి అల్చి ఏమి సమాధానం ఇవ్వగలదు? తను ఎక్కడ నుండి తీసగలదు? ఎన్ని అప్పులు చేయగలదు? దొంగ పెబ్బు రాముడు పారాయి దుకాణానికి అర్పిస్తున్నాడు తన రెక్కల విద తప్పిన వియ్యం ఎన్ని రోజులకు సరిపోతాయి? పనిచేయడానికి పనులులేవు. పస్తు వలేదు. మరిముప్పొద్దు అన్నం ఎలా వస్తుంది? తన రాముడు ఇలా మారిపోయాడే? ఇవన్నీ ప్రతిదినం అల్చి లో మెలుగుచున్న ప్రశ్నలేగాని జాటి కెప్పుడూ సరియైనజవాబు దొరకలేదు. ఆ ప్రశ్నలే మరల అల్చిలో మెలగినవి. కరంక మెదలక కూర్చున్న అల్చి శాంత మూర్తి రాముడిలో రౌద్రం రేపింది పెద్దపెద్ద అంగలతో అల్చివద్దకు వచ్చి ప్రక్క ఒక తాపు తన్ని "ఊ...లే... ఇప్పుడు వండు" అని అరిచాడు వియ్యం ఉన్నవో లేవో అని తలుపుకొడుతూ జవాబుగా "అమ్మో" అని మూర్ఛిందిది అల్చి. కాని లేవలేదు. ఊపిరిపోతున్న కొప్పుముడి తన మొరటు చేతులతో పట్టుకొని బలవంతాన అల్చినిలేపుకొని పోయి కుండలవద్దకు తోశాడు. అల్చి పొవు

(మిగతా 4వ పేజీలో)

కథానిక

నుమకు తీయవేలేదు. సూర్యుని లేత కిరణాలుగా ఆమె పెదవుల మీద ఒక చిరునవ్వు ప్రకాశించింది. గుడిసె బయటకు వెళ్ళి అంజాచిమ్మి శాపిగా కూర్చొని ముగ్గులు దిద్ద వారంభించింది.

రాముడు ఇప్పటికిలేచి మెల్లగా బయటికివచ్చి అల్చి వక్కనవిలబడి ఆమె వలని చేతులు ముగ్గువేయడంలో తిరుగుచున్న వంపులను చూస్తూ ఆనందిస్తున్నాడు. మార్పుకాంతి ఆమె ముంగురులతో దాగుడుమూతలాడుచున్నది

పనిముగించి తలయెత్తి తను వేసిన ముగ్గును సగర్వంగా చూస్తూ కొన్ని పోట్లు చిన్నచిన్న మార్పులు చేసి లేచి నుంచున్నది. రాముడు ఆమెను చూచి చిన్నగా నవ్వాడు ఆ నవ్వుతో తన నవ్వును మేళవించి "ఏం మామా బాగా లేదూ?" అని అడిగింది "ఎందుకు లేదూ? చక్కగా ఉంది నీలా గే" [illegible] టి తెంపళ్ళాకొంకెం ఎరువు చేసింది "పో మామా" అంటూ గుడిసెలోకి పరుగుతీసింది.

తలకు పాగా చుట్టుకొని, భుజం మీద పలిమూట కాడిపెట్టుకొని "పొలుబ్బాన వేళా" అని అల్చికి చెప్పి పొలం పనికి బయలుదేరాడు రాముడు కూని రాగంతో కొంతసేపుండి రాముడు అతను పోయిన దెసకే చూస్తూ నిలబడి తరువాత రాముడు పొడిన పాటలే తను కూడా కూనిరాగం తీస్తూ తన పనిలో లీనమై పోయింది అల్చి.

మధ్యాహ్నం

చెట్లు తమ నీడలను సలుదెసల పరుస్తున్నాయి పొలంగటు మీదుగా మామకు అన్నం పటుకొని పోతున్నది అల్చి, మెల్లగా నడచివెళ్ళి పుంతకేరింది. పుంతలో పొన్నచెట్టు క్రింద అల్చికోసం ఎదురు చూస్తున్నాడు రాముడు. అల్చి వచ్చింది కొంతం అయాసపడుతూ "ఏం అంత అలసిపోయావు అల్చీ?" అడిగాడు రాముడు ఎంతో ప్రేమతో. అన్నం రాముని ముందుంచి "అబ్బే ఏమీ లేదు మామా కొంతం ఎండగా వుందిగదూ" అన్నది అల్చి పైటదేగుతో మొగం తుడుచుకుంటూ మారుమాటాడక చిరునవ్వుతో మూకుడులోని అన్నతీసుకున్న తన మామను చూస్తూ" పాపం ఎంత ఆకలిగా వున్నాడో, తమ పండిన పత్తడి కాగున్నదో లేదో అని తలచుకుంటూ వుండిపోయింది అల్చి. చేటుకొమ్మ మీద ఉడుతల జంట ఒకటి కొమ్మమీద నుండి కొమ్మకి దూకుతూ చిన్నగా అరచుకుంటూ ఆడుకుంటున్నవి, వాళ్ళక్క పిచ్చుకల గుంపొకటి గోలచేస్తున్నది? ఎండపేడికి మాడిపోకున్న పైర్ల మీద నుంచి విసేగాలికి ఆ తోపులోని చెటు ఒక పొరి ఊగినవి. మొగం మీదపడి చికాకు పరచే ముంగురులను పైకెగదోసింది అల్చి. రాముడు లోఅవం పూరిచేశాడు "ఏం మామా-అన్నం బాగాల్లేదు కదూ?" అని అడిగింది మెల్లగా "వద్దాలేదులే" అన్నాడు రాముడు. "వియ్యం లేవు" అన్నది అల్చి ఎక్కడో చెట్లలోకి చూస్తూ. "లేవా? పాయంత్రం కరణంగార్ని అడుగుతానులే" అన్నాడు అలోచిస్తూ కొంతసేపుండి రాముడు అల్చివంక చూచి "ఏమే అల్చి నీమొగం వాడిపోయిందేం? అన్నం తిన్నావా?" అని అడిగాడు. చియివవ్వుతో తలవంచుకున్నది అల్చి. "ఏం తినలేదుగదూ?" ఆ న్నాడు రాముడు లేదన్నట్లుగా మెల్లగా తలవూపింది అల్చి "అన్నం అంతా నాకోసం పట్టుకొచ్చావు అవునా?" ఆ కడకళ్ళలో మూరనం తొణకసలాడింది. జవాబుగ మరొక నవ్వునవ్వింది అల్చి. రాముని మొగంలో విచారం ప్రేమ ఒక్క పారిగ మెదిలినవి. ఆదరంతో అల్చిని అక్కున చేర్చుకున్నాడు.

ఆ మిట మధ్యాహ్నం కూడా చెటు చాటునుండి కోకిల కూసింది దానికి జవాబుగా మొక్కడ నుండో మరొక కోకిల కూసింది. అల్చి లేవకపోవడం చూచి కుండలను చూచాడు రాముడు. అవి అన్నీ ఖాళీ అని బోర్లవేసివున్నవి. రాముడికి అగ్రాంమంటు నెత్తికెక్కింది యుక్తాయుక్తజ్ఞానాన్ని కోల్పోయాడు "వండలేదేం?" అరచాడు. "లేదు..." మెల్లగా అంది అల్చి. "లేదూ? ఏం వచ్చింది... రో...గం?" గర్జించాడు జవాబులేదు. అల్చి నిరసించిన తల చేతులో ఒరిగిపోయింది ప్రొద్దున్న ఏమీ లేదు..... యిప్పుడూ లేదు... ఏమి తినమన్నావు?" అడిగాడు దీనికి అల్చి ఏమి సమాధానం ఇవ్వగలదు? తను ఎక్కడ నుండి తీసగలదు? ఎన్ని అప్పులు చేయగలదు? దొంగ పెబ్బు రాముడు సారాయి దుకాణానికి అర్పిస్తున్నాడు తన రెక్కల విద తప్పిన వియ్యం ఎన్ని రోజులకు సరిపోతాయి? పనిచేయడానికి పనులులేవు. పస్తు వలేదు. మరిముప్పొద్దు అన్నం ఎలా వస్తుంది? తన రాముడు ఇలా మారిపోయాడే? ఇవన్నీ ప్రతిదినం అల్చి లో మెలుగుచున్న ప్రశ్నలేగాని జాటి కెప్పుడూ సరియైనజవాబు దొరకలేదు. ఆ ప్రశ్నలే మరల అల్చిలో మెలగినవి. కరంక మెదలక కూర్చున్న అల్చి శాంత మూర్తి రాముడిలో రౌద్రం రేపింది పెద్దపెద్ద అంగలతో అల్చివద్దకు వచ్చి ప్రక్క ఒక తాపు తన్ని "ఊ...లే... ఇప్పుడు వండు" అని అరిచాడు వియ్యం ఉన్నవో లేవో అని తలుపుకొడుతూ జవాబుగా "అమ్మో" అని మూర్ఛిందిది అల్చి. కాని లేవలేదు. ఊపిరిపోతున్న కొప్పుముడి తన మొరటు చేతులతో పట్టుకొని బలవంతాన అల్చినిలేపుకొని పోయి కుండలవద్దకు తోశాడు. అల్చి పొవు

(మిగతా 4వ పేజీలో)

అమరమూర్తి అరవింద ఘోష్

అరవిందఘోష్ 1872 సంవత్సరమున ఆగస్టు 16వ తేదీన కలకత్తాలో జన్మించెను. ఇతని పితృపాలు కృష్ణధనఘోష్. తల్లి స్వర్ణలతాదేవి కృష్ణధనఘోష్ స్వదేశమున యం.బి.బి.ఎస్ డిగ్రీని పొందినఅనంతరము ఉన్నతతర విద్యనిమిత్తమై ఇంగ్లాండునకు పోయెను అచటనున్న అబ్బాస్ విశ్వవిద్యాలయమందు యం.డి డిగ్రీని పొంది స్వదేశమునకు తిరిగి వచ్చెను. ఇతనికి పాశ్చాత్య నాగరికత యందు అత్యంత ప్రీతి. మరియు పాశ్చాత్య విద్యావిధానమునందు సంపూర్ణాభిమానము గలవాడు అందువలన అరవిందుని. అతని సోదరులను డార్జిలింగ్‌లోని లోరెటో కాన్వెంటు పాఠశాలయందు చేర్పించిరి అరవిందుడు మూడవ కుమారుడు. కొన్ని దినముల తరువాత కృష్ణధనఘోష్ మాంచెస్టరు నగరమందు అరవిందుని, అతని సోదరులను డెవెట్స్ అను ఆంగ్లదంపతుల సంరక్షణము నందుంచిరి. అరవిందునకు ఆ దంపతుల మూలమున వ్యక్తిగత శిక్షణ అత్యధికమయ్యెను డెవెట్ లాటిను భాషయందు గొప్ప విద్వాంసుడు. అందువలన అతను అరవిందునకు లాటిన్ భాషయందు గట్టి పునాదిని నిర్మించెను. కొన్ని కారణాలవల్ల డెవెట్ దంపతులు ఆస్ట్రేలియాకు వెళ్ళినందువల్ల అరవిందుడు లండను నందలి సెయింట్ పాల్ పాఠశాలకు పంపబడెను.

అరవిందుని యోగ్యత. ప్రతిభ వలన అచ్చట ప్రధానోపాధ్యాయులవారిని ఆకర్షించుకొనెను. అరవిందునకు ప్రధానోపాధ్యాయుడు స్వయంగా గ్రీకు భాషను బోధింప మొదలిడెను. కొద్ది కాలములోనే ప్రధానోపాధ్యాయునితో ఉన్నతతరగతులలో అరవిందునకు ప్రవేశము కల్పించవలెను ఇటు అరవిందుడు బాల్యావస్థలోనే గ్రీకు లాటిన్ భాషలలో పాండిత్యమును గడించెను అతడు చాత లండన్ నగరమందలి కింగ్స్ విశ్వవిద్యాలయములో ప్రవేశించెను. అతని ప్రజాదిశేషమును చూచి అతనికి పందొమ్మిదవ సంవత్సరము కు 80 పౌనులజీతమున విద్యార్థి

సర్వశ్రీ సుబోధ్ కుమార్

వేతనము లభించెను ఐరోపా యొక్క ప్రాచీన-మధ్య- ఆధునిక యుగముల చరిత్రను ఆంగ్ల పారస్వతమందలి పద్యకవితను, ఫ్రెంచి పారస్వతమును కల్పశాస్త్రము శాస్త్రీయమును ఇత్యాది మహాగ్రంథములను చదువుటయందు అరవిందుడు అమిత శ్రద్ధ చూపెను. కింగ్స్ విశ్వవిద్యాలయమందు గ్రీకు లాటిన్ భాషలయందు పద్యరచనాపోటీ విషయమున సంవత్సరమునకు గల బహుమతులన్నింటిని అతడే గెలుచుకొనెను. 1895 సంవత్సరములో గ్రీకు, లాటిను భాషలలో ఉత్కృష్టావధీక-అంకములను కూడ నిత్తడు పొందెను తరువాత ఇండియన్ సివిల్ సర్వీస్ పరీక్షయందు ఉత్తీర్ణుడయ్యెను. కాని ఆ విషయమున అతనికి సహజమైన అభినివేశము లేకుండెను అందువలన అజాధరమునుండి విముక్తిని పొందతలచి, ఐ.సి.యస్. పరీక్షను నిరాకరించక యుక్తియుక్తమైన అశ్వస్వారియందు తనకు అర్హత లేదను విషయమును అధికారుల దృష్టికి తెచ్చెను

అరవిందుడు ఇరువది సంవత్సరముల ప్రాయమునకే అపారారడమైన విద్యార్హతలను సంపాదించెను. ఇటలీ జర్మను ఇత్యాది ఇతరములయిన ఐరోపా భాషలయందు కూడ అతడు గొప్ప ప్రావీణ్యమును గడించెను. సంగ్రహంగా చెప్పవలెనన్న అతని జ్ఞానము యిరవైఆరు పాశ్చాత్య [illegible] కొనుటకు అవసరమయిన ఉత్తమ జ్ఞాన సాధనముల జాతకార్థించెను.

అరవిందుడు తన డియొక్క ఆర్థిక దౌర్బల్యమును బట్టి అతడు ఉద్యోగ సంపాదన కొరకు ప్రయత్నించవలసి వచ్చెను. ఆ సమయమందు బరోడా మహారాజు ఐన స్వర్గీయ శ్రీ సాయాజీరావు గాయక్వాడ్ ఇంగ్లండునకు వచ్చుట తటస్థించెను. ఆనువర్ణవకాశమును పురస్కరించుకొని జేమ్స్ బాటన సహాయమున అరవిందుడు గాయక్వాడ్‌తో పరిచయమును సంపాదించెను. అరవిందుడు ఇంగ్లండులో ఉండగానే రచించిన పద్యసముదాయము, అతడు భారతదేశమునకు వచ్చినతోడనే పుస్తక రూపమును దాల్చెను. అరవిందుడు పెక్కు కావ్యములను రచించెను. అందులో మిక్కిలి గీతములు, విషాదాత్మ ప్రేమయనువి కీర్తింపదగినవి. కళాశాలా ధార్యుడుగను, బరోడాలో రాజకీయోద్యోగిగను ఉన్నప్పుడు అరవిందుడు బహువిధములగు సారస్వత రచనలను రచించెను. ప్రథమమునుండియు శ్రీ అరవిందునకు వ్యక్తి సంపత్తిగాని వ్యక్తిగత మోతముగానీ, ఉన్నతత్వముగా లేవలేదు. మిక్కిలి అవమాన కరమగు పేదాధర్మముండియు అజ్ఞాతాంధకారము నుండియు స్వదేశీయులను విముక్తులను గావించుటకై యత్నించుట తన ముఖ్య కర్తవ్యముగా అతడు గుర్తించెను. తన పేరు ప్రఖ్యాతులు పెంచుకొనుటకు ప్రజా వ్యతిరేకలలో రాజకీయ విషయములను గురించి అతను వ్రాయుచు వచ్చెను. శ్రీ అరవిందు 1902 సంవత్సరములో రాజకీయ యాందోళనములో ప్రవేశించెను.

రాజకీయ చర్యలకు సంఘములను నిర్మించుటకు ఉద్యుక్తులై యున్న పురోగాములగు వారితో అతడు చేతులు కలిపెను రాజకీయ సంస్కార్యక్రమమునందు స్వరాజ్య సంపాదనము, విదేశవస్తు బహిష్కరణము స్వదేశోద్యమము ప్రధాన లక్ష్యములైన యుండెను. స్వరాజ్యమనగా శ్రీ అరవిందుని దృష్టిలో మితవాదుల భిక్షకని దానము కాదు సంపూర్ణ స్వాతంత్ర్యమే జాతీయ సంస్థ యొక్క ప్రధాన లక్ష్యము

లార్డు కర్జన్ యొక్క వంగ విభజన దురహంకార చర్య వంగదేశము వంతటిని ఏక ముఖముగ కలవర పరిచెను. ఈ వంగదేశ విభజన విషయమైన కారణము రద్దగు వరకు పోరాటమును పాల్గొనుటకై నిశ్చయించవలెను. 1906వ సంవత్సరము అక్టోబరు 16వ తేదీన విలాహార దీక్షలతోను, శోకములతోను ప్రతికార మాచరణగు దినముగ జరుపవలెను. శ్రీ అరవిందుడు 1904 1906 సంవత్సరములలో జరిగిన కాంగ్రెసు

(మిగతా 5వ పేజీలో)

తృతీయ ప్రణాళికా కాలంలో రాష్ట్రంలో ఆగ్నేయ రైల్వే సాధించిన ప్రగతి

ఆగ్నేయ రైల్వేపనిచేస్తున్న ఆరు రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ ఒకటి విశాఖపట్నం రేవు, కాజీపేట రైల్వే కూడలితో సహా వున్న విశాఖపట్నం జిల్లాలోని భాగం. శ్రీకాకుళం జిలా మొత్తం ఆగ్నేయరైల్వేపైవుంది. ఈ పాంతంలో ఆగ్నేయ రైల్వేకు చెందిన 425 కిలోమీటర్ల రైలుమార్గం, 57 రైల్వేస్టేషనులున్నాయి. విశాఖపట్నం రేవు ఆధారం ప్రాంతంలో ప్రముఖ భాగం యీ రైల్వేపైనే వుంది దక్షిణదిశగా కదిలే రవాణాలంతా వాల్తేరు రైల్వేకూడలి ద్వారానే నడుస్తుంది.

హిందుస్థాన్ షిప్‌యార్డు నిర్మాణ కేంద్రం కాలేక్పు మావెకుర్ద కర్మాగారం వంటి భారీ పరిశ్రమలు విశాఖపట్నంలో స్థాపించబడ్డాయి. ఇకముందు ఒక యెరువుల కర్మాగారం, ఒక పాలిమెర్ కర్మాగారం, భారీరేకులు-పాత్రల తయారీ కర్మాగారం యిక్కడస్థాపించబడతాయి ఈ ప్రాంతంలో ప్రభుత్వరంగంలో ఉక్కు కర్మాగారాన్ని స్థాపించేటందుకు ఆలోచనలుకూడా జరుగుతున్నాయి. భారత నౌకాదళానికి చెందిన ప్రముఖ నౌకా కేంద్రం యిక్కడవుంది. గతవిడిపెట్రోల్ మాంగనీస ఫ్యాక్టరీ, శ్రీకాకుళంలోని సహకార చక్కెర కర్మాగారం, చిట్టివలస, పెద్దిమర్ల వద్దనున్న అనకాపల్లి మిల్లులు యీ ప్రాంతంలో చెప్పుకొనదగిన పెద్దపరిశ్రమలు.

జపానుకు యెగుమతయే సాలీనా 60లక్షలటన్నుల ఇనుపఖనిజం ఆగ్నేయ రైల్వేమీదుగా విశాఖపట్నం రేవుకు రవాణా చేయబడుతుంది. ఒరిస్సాలోని కిరుబురు ప్రాంతపు గనులనుండి ఆగ్నేయ రైల్వేచే క్రొత్తగానిర్మించబడిన సంబల్‌పూర్-టిటిలాగర్ రైలు మార్గం ద్వారా అప్పుడే సాలీనా 20 లక్షల టన్నుల ఇనుపఖనిజం రవాణా ప్రారంభమైంది.

అభివృద్ధి కార్యక్రమం

దినదినాభివృద్ధి చెందుతున్న విశాఖపట్నం రేవుకు జరిగేరవాణా. దక్షిణాదికిపోయే రవాణా అవసరాలను అదుకొనడానికిగాను వాల్తేరులోయార్డు 6కోటు ఖర్చుపెట్టి భారీ మార్షలింగుయార్డును ఆగ్నేయ రైల్వే నిర్మిస్తూంది ఈ భారీ మార్షలింగుయార్డు నిర్మాణం 1969 సంవత్సరాంతానికి పూర్తియేటప్పటికి రోజుకు 2000 రైలువేగన్లను మోసే మీద మార్చిడివేసే సామర్థ్యం కలిగివుంటుంది. రోజుకు ఆగ్నేయరైల్వే, దక్షిణ రైల్వేల మధ్య 700 వేగన్లు యిరుదిశలగాను, రైల్వేలు, విశాఖపట్నం రేవుల మధ్య 800 వేగన్లు యిరుదిశలగాను మార్చిడి జరుగుతాయి ఈ యార్డు నిర్మాణంలోని మొదటిదశ గత 1965 సంవత్సరములో పూర్తిచేయబడి, 8 లైన్లు



వాల్తేరులోని ఆగ్నేయ రైల్వే డీజిల్ లోకోషెడ్, రెండుకోటి రూపాయల ఖర్చుతో నిర్మించిన ఈ లోకోషెడ్‌లో 60 డీజిల్ ఇంజన్ల సర్వీసింగ్‌కు వసతులు ఉన్నాయి.

రవాణాకు అప్పగించబడ్డాయి. ఈ యార్డులోని హంపు (యెత్తు) నుండి వర్గీకరణ చేయుటకొరకుగాను వివిధ లైన్లలోనికి దిగజారే వేగన్లు యాంత్రికంగా వేగన్లకుగాని, వాటిలోని సరుకుకుగాని దెబ్బ తగలకుండా ఆపేరిటార్డరులు, ఆటోమాటిక్ రూట్ సెట్టింగు యేర్పాట్లు మొదలైన అత్యంత ఆధునాతన పరికరాలు అమర్చబడినాయి.

కిరుబురు, బైలాడిల్ల గనులనుండి జపానుకు ఇనుపఖనిజాన్ని యెగుమతి చేసే పథకంలోనిభాగంగాఆగ్నేయరైల్వే వాల్తేరువద్ద రూ. 1 కోటి వ్యయంతో

(మిగతా 4వ పేజీలో)

Do yourself a flavour with BREWERY FRESHNESS in today's buy!



జింఖానా
పిల్స్‌నెర్ లాజర్ బీర్

దీనిలో వుండే సువాసనచే అందరూ మెచ్చుకుంటారు. మీరు ఏ ఆహార పదార్థం తిన్నా, దాని రుచిని పెంచి పూర్తి తృప్తిని కలిగిస్తుంది. ఆహ్లాదాన్ని కల్గించడానికి ఈనాటి పానీయం ఇది - కారణం అందులోని రుచే.
110 సంవత్సరాలపైబడి అనుభవంతోచేసిన మా ప్రొడక్టులు విశిష్టమైనవి

డయర్ మీకిన్ బ్రెవెరీస్ లి.,
స్థాపితం: 1855
మోహన్‌నగర్, హుజియాబాద్ (యు.పి)
సోలాన్ బ్రెవెరీ-లక్నో డిస్టిలరీ-కసౌలీ డిస్టిలరీ

DMB.AP.

GOODYEAR

ట్రక్ టైర్లపై ఖర్చులను మిగల్చడం ఎలా



గుడ్‌ఇయర్ 3T కార్డ్ టైర్లనే అమర్చుకోండి



టైర్లు పేలిపోతాయనే సమస్యే వుండదు



కారణం: 3T కార్డ్ ఉక్కుకంటే దృఢమైనది



ఎన్నోమార్లు ధీమాగా రీట్రెడ్లు చేసుకోవచ్చును



ఎంతో డబ్బు మిగుల్చుకోవచ్చును

GOODYEAR

ప్రపంచంలోకెల్లా పెద్ద టైర్ మరియు రబ్బర్ కంపెనీ-భారతదేశంలో 1922వ సం॥ నుండి సేవచేయుచున్నది



నిశ్చింతగా గుడ్‌ఇయర్ వాడండి!

ట్రాక్షన్ హై-మైలర్

ఆగ్నేయ రైల్వే ప్రగతి

(శివ పేజీ తరువాయి)

మానవ ఖనిజ మార్పిడి యార్డును నిర్మించింది. ఈయార్డు యిదివరకే పని ప్రారంభించింది. ఈ ఖనిజ రవాణావలన యాగవలే విధంగా 68 టన్నులు ధరించే బి ఓ ఎల (గూండోలా) ప్రత్యేకరకపు వేగన్లను ఆగ్నేయ రైల్వే రవాణాలో ప్రవేశపెట్టింది. ఒక్కొక్కటి 63 అడుగులకు పైగా పొడవున్న యీ వేగన్లు 44 గొలుసుకట్టుగా ఒక్కొక్క ఖనిజ రవాణా బండిలోను వుంటాయి.

వాల్తేరు - విజయనగరంల మధ్య నున్న 60 కిలోమీటర్ల రైలుమార్గం అప్పుడే జంటమార్గంగా మార్చబడింది. ఖరగ్‌పూర్, విజయనగరంలమధ్యనున్న 708 కిలోమీటర్ల మార్గం ప్రస్తుతం జంట మార్గంగా మార్చబడుతూంది. ప్రస్తుతం దగా అభివృద్ధిచేసిన రవాణావసతుల దృష్ట్యా యీ తూర్పుతీర రైలు మార్గంలోని సేవన్నలో టాపిలు పొడిగించబడుతున్నాయి; రైలుమార్గాన్ని యెత్తుచేసి, బలపరచి, స్థాయీకరణ చేయడం; కొత్త క్రాసింగు స్థానను తెరవడం; సిగ్నలింగు యింటర్‌లాకింగుల స్థాయిని మెరుగుపరచడం-వగైరా రైలుమార్గ సామర్థ్యాభివృద్ధి కార్యక్రమాలు అమలుపరచబడుతున్నాయి. ఈ అభివృద్ధి కార్యక్రమాలన్ని పరిమాప్తి చేయడానికి కలకత్తా, మద్రాసులమధ్య సంపూర్ణంగా జంటరైలుమార్గం యేర్పడే టప్పటికి యీతూర్పుమార్గంలోని ప్రయాణీకుల, సామగ్రి రైలుబళ్ళరవాణాలో అద్భుతమైన ప్రగతి సాధించబడుతుంది. వలాసా, విజయనగరంల మధ్య 142కిలోమీటర్ల భాగంలో యిప్పుడు పని జరుగుతూంది. ఈభాగాన్ని జంట మార్గంగా మార్చేటందుకు గాను కొత్తగా పెద్దని చిన్నవి-అనేక వంతెనలను నిర్మించవలసి వస్తుంది. వీటిలో శ్రీకాకుళం రోడు దగ్గరవున్న వంశధార నదిపై వంతెన, దూసిపేట వున్న బాగావళి నదిపైవంతెన వెలిమిల్లదరిలో చంపావతినదిపై వంతెన ముఖ్యమైనవి. ప్రస్తుతం యీ మూడు నదుల మీద రైలు వంతెనలకు ప్రక్కగా రెండవ వైపు కొరకుగాను రెండవ వంతెనలు కొత్తగా నిర్మించబడతాయి. చంపావతి నదిపై రెండవ వైపు వంతెన నిర్మాణం తొలివారే ప్రస్తుతం వున్న వంతెన పొడవు రెట్టింపుచేయబడుతుంది.

వాల్తేరుకు దరిలోవున్న కొత్తవలస నుండి మధ్యప్రదేశ్‌లోని కిరందూల్ వరకు 448 కిలోమీటర్ల పొడవు బారు. రీకోట్ల వ్యయంతో యిప్పుడు నిర్మించబడుతూ, అతిరిక్త నిర్మాణంలో వున్న కొత్త రైలుమార్గం ఆ ప్రాంతంలోని అతిశయ ఖనిజ సంపదను వెలికి తేవడమే కాకుండా, దైనందిన ప్రాంతపు యిరువగమల మంది విశాఖపట్నం రేవు ద్వారా రాగ అపానుకు యెగుమతయ్యే యినుప ఖనిజాన్ని పాలిపా 60 లక్షల టన్నుల వరకు రవాణా చేయడానికి కూడా ఉపయోగపడుతుంది. ఈ కొత్త రైలుమార్గం నిర్మాణానికి అనుగుణంగా కొత్త వలసమంది విశాఖపట్నం వరకు 27 కిలోమీటర్ల రైలు మార్గాన్ని ఆగ్నేయ రైల్వే సమీపమున్న అంధ్ర ప్రాంతంలో స్వాతీయ సంచవర్ష ప్రణాళిక ప్రారంభంలోను, అంతంలోనువున్న ప్రయాణీకుల రైలుబళ్ళ సర్వీసులను పరిపాలించాలనే అరణ్యంలో వున్న ఒక్క ఖనిజ రాజధాని-హైదరాబాదు ఎక్స్‌ప్రెసులకు బదులుగా ప్రణాళికాంతంలో 4 జతల ఎక్స్‌ప్రెసులు అనగా హౌరా-మద్రాసు జతకు, హౌరా-మద్రాసు ఎక్స్‌ప్రెస్, పూరి-హైదరాబాదు ఎక్స్‌ప్రెస్, యిటీవల ప్రారంభించిన రాజానగరం-వాల్తేరు పె-పిల్లి ఎక్స్‌ప్రెస్ సర్వీసులు వున్నాయి అరంభంలోవున్న 4జతల ప్యాసింజరు బళ్ళలో ఒక జత (రాయపూర్-వాల్తేరు ప్యాసింజరు)ను దుర్గ వరకు పొడిగించి విశాఖ ఉక్కు నగరంకు కాకపోతల సౌకర్యాన్ని అంధ్రప్రాంతం రక్షణాది నుండి వచ్చే ప్రయాణీకులకు కలిగించడమైంది అదే విధంగా జమ్‌షెడ్‌పూరు ఉక్కు నగరానికి రాకపోకలు కూడా క్రొత్త పైప్-లైన్ ఎక్స్‌ప్రెస్ వలన సుఖతరమయ్యాయి. లోపాలి పాలాగుల మధ్య అరంభంలోవున్న మిక్స్‌డ్ పటిల్ స్టేషనులు 3 జతల నుండి 4 జతలకు హెచ్చింపబడాయి.

ఇదివరకు హౌరా - మద్రాసు మెయిన్ బళ్ళు లాగుటకు శక్తివంతమైన రెండు డీజిల్ యింజన్లు ఉపయోగించబడుతున్నాయి ఇదివలన హెచ్చు సంఖ్య పెట్టెలతో యీ బండి మునపటి కంటె అదనంగా మూడవవంతు ప్రయాణికులు లాగ్గల్గి మొత్తం మీద మద్రాసు హౌరా, మద్రాసు లమధ్య బండి సగటు వేగం కూడా అధికమైంది. తూర్పుతీర రవాణా దక్షిణాదికి పోయే సామగ్రి రవాణా బళ్ళలో 80 శాతం పైగాను. వాల్తేరు-రాయపూర్, టిటిలాఘర్ - బల్లార్షా విభాగాలతో నడిచే అన్ని సామగ్రి రవాణా బళ్ళు కూడా యిప్పుడు డీజిల్ యింజన్ల చేతనే లాగబడుతున్నాయి. ఇందువలన సామగ్రి రవాణా బహుత్వరితంగా సాగుతూంది.

పెరుగుతున్న జనాభా అవసరాలను తీర్చే యింజన్ల పరిస్థితి ఆశాజనకంగా వుంది. ఈ సంవత్సరం 6 డీజిల్ యింజన్లు, 3 విద్యుత్ యింజన్లు, 3 ఆవిరి యింజన్లు కొనుగోలు చేయబడ్డాయి